**ఈ డీఎన్ఏ**

జలావరణాన్ని, జలచరాలను పరిరక్షించేందుకు ఎన్విరాన్‌మెంటల్ డీఎన్ఏ (ఈ డీఎన్ఏ)ను రూపొందించినట్లు హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) మే 11న వెల్లడించింది. దీన్ని తొలిసారి తూర్పు కనుమల్లో వినియోగించి అక్కడి జలవనరుల్లోని నిషేధిత క్యాట్‌ఫిష్ సంతతిని సమర్థంగా గుర్తించింది. మత్స్య సంపదకు తీవ్ర నష్టం కలిగించే క్యాట్‌ఫిష్‌ను గుర్తించేందుకు ఈ డీఎన్ఏ విధానాన్ని సీసీఎంబీ అభివృద్ధి చేసింది.

# నాబార్డ్ ప్రకటించిన ఈ-నారీ పథకం దేనికి సంబంధించింది?

**గ్రూప్స్ ప్రత్యేకం**

## ఎకానమీ

**1. తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం-2023 ప్రకారం తెలంగాణలోని కింది జిల్లాల రేషన్ షాపులను అవరోహణక్రమంలో అమర్చండి.**
ఎ. నల్లగొండ బి. రంగారెడ్డి
సి. సంగారెడ్డి డి. నిజామాబాద్
ఇ. సిద్దిపేట
1) ఎ, బి, ఇ, సి, డి 2) ఇ, బి, సి, ఇ, డి
3) ఎ, బి, సి, డి, ఇ 4) ఎ, సి, బి, డి, ఇ

**2. కింది వాటిలో మహారత్న కంపెనీలు?**
ఎ. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్
బి. ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ
సి. మహానగర్ టెలిఫోన్ నిగం లిమిటెడ్
డి. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్
ఇ. ఆయిల్ ఇండియా లిమిటెడ్
1) డి, సి 2) బి, డి, ఇ
3) సి, డి, ఇ 4) డి, ఇ

**3. తెలంగాణ రాష్ట్రంలో రెండో దశలో ఏర్పాటు చేసిన పారిశ్రామిక కారిడార్లు ఏవి?**
ఎ. హైదరాబాద్-మంచిర్యాల పారిశ్రామిక కారిడార్
బి. హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్
సి. హైదరాబాద్-నల్లగొండ పారిశ్రామిక కారిడార్
డి. హైదరాబాద్-ఖమ్మం పారిశ్రామిక కారిడార్
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) ఎ, డి 4) ఎ, బి, సి, డి

**4. కింది వాటిని జతపర్చండి.**

| పరిశ్రమలు | జిల్లా |
|---|---|
| ఎ. నిమ్జ్ | 1. సంగారెడ్డి |
| బి. హరిత చిన్నపరిశ్రమల పార్క్ | 2. యాదాద్రి భువనగిరి |
| సి. తెలంగాణ స్పిన్నింగ్ మిల్లు | 3. మేడ్చల్-మల్కాజిగిరి |
| డి. సంఘీ వస్త్ర పరిశ్రమ | 4. రంగారెడ్డి |

1) ఎ-1, బి-4, సి-3, డి-2
2) ఎ-1, బి-3, సి-2, డి-4
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-2, బి-1, సి-4, డి-3

**5. ప్రపంచ ఆహార భద్రతా సూచీలో సరైనవి గుర్తించండి.**
ఎ. ఈ నివేదికను విడుదల చేసింది- ది ఎకనామిస్ట్
బి. ఈ నివేదికను మొదటగా 2013లో విడుదల చేశారు
సి. ఈ నివేదిక నాలుగు అంశాలను ఆధారం చేసుకొని రూపొందిస్తారు
1) అన్నీ సరైనవే 2) ఎ, సి
3) ఎ, బి 4) బి, సి

**6. 2024, ఏప్రిల్‌లో ఏ కంపెనీకి నవరత్న హోదా ప్రకటించారు?**
1) ఇండియా రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ
2) రైల్ ఇండియా టెక్నికల్ అండ్ ఎకనామిక్ సర్వీసెస్
3) ఓఎన్‌జీసీ విదేశ్ లిమిటెడ్
4) రైల్వే వికాస్ నిగం లిమిటెడ్

**7. 2024-25 సంవత్సరం కేంద్ర ప్రభుత్వ మధ్యంతర బడ్జెట్‌లో పెట్టుబడుల ఉప సంహరణ లక్ష్యం ఎంత?**
1) రూ.51 వేల కోట్లు
2) రూ.50 వేల కోట్లు
3) రూ.61 వేల కోట్లు
4) రూ.60 వేల కోట్లు

**8. కింది వాటిని జతపర్చండి.**

| పథకం | ప్రారంభించిన సంవత్సరం |
|---|---|
| ఎ. మేక్ ఇన్ ఇండియా | 1. 2021 |
| బి. పీఎం గతిశక్తి | 2. 2015 |
| సి. స్టాండప్ ఇండియా | 3. 2016 |
| | 4. 2017 |

1) ఎ-1, బి-2, సి-3
2) ఎ-2, బి-1, సి-4
3) ఎ-1, బి-3, సి-2
4) ఎ-2, బి-1, సి-3

**9. కింది వాటిని జతపర్చండి.**

| గ్రంథం | రూపకర్త |
|---|---|
| ఎ. ప్లాన్డ్ ఎకానమీ ఫర్ ఇండియా | 1. మోక్షగుండం విశ్వేశ్వరయ్య |
| బి. గాంధీ ప్రణాళిక | 2. ఎంఎన్ రాయ్ |
| సి. ప్రజా ప్రణాళిక | 3. జయప్రకాశ్ నారాయణ్ |
| డి. సర్వోదయ | 4. శ్రీమన్ నారాయణ్ అగర్వాల్ |

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-1, బి-3, సి-2, డి-4
3) ఎ-1, బి-4, సి-2, డి-3 4) ఎ-1, బి-2, సి-4, డి-3

**10. నీతి ఆయోగ్ అనుసరిస్తున్న సమాఖ్య రకాలు కింది వాటిలో ఏవి?**
ఎ. సహకార సమాఖ్య బి. పోటీ సమాఖ్య
సి. కేంద్రీకృత సమాఖ్య
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, సి 4) సి

**11. కింది వాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి.**
ఎ. కోల్ ఇండియా లిమిటెడ్ దేశంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ
బి. కోల్ ఇండియా లిమిటెడ్ మహారత్న సంస్థ
సి. సింగరేణి కాలరీస్ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ
1) ఎ, సి 2) సి
3) బి, సి 4) ఎ, బి, సి

**12. ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)కి సంబంధించి సరైన అంశాలను గుర్తించండి.**
ఎ. సెజ్ విధానం ప్రకటన- 2000
బి. సెజ్ చట్టం చేసిన సంవత్సరం- 2005
సి. సెజ్‌లలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు వంద శాతం అనుమతి ఉంది
డి. ఎగుమతుల ప్రాసెసింగ్ మండలం నమూనా క్రమేణా సెజ్ నమూనాగా మారింది
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, డి 4) అన్నీ సరైనవే

**13. కింది వాటిని జతపర్చండి.**

| జాబితా-1 | జాబితా-2 |
|---|---|
| ఎ. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు | 1. మాంటెక్ సింగ్ అహ్లువాలియా |
| బి. నిరంతర ప్రణాళిక భావన ప్రవేశ పెట్టింది | 2. ప్రొ. లక్డావాలా |
| సి. నిరంతర ప్రణాళిక ప్రవేశ పెట్టినప్పటి ఉపాధ్యక్షుడు | 3. గుల్జారీలాల్ నంద |
| డి. ప్రణాళిక సంఘం చివరి ఉపాధ్యక్షుడు | 4. గున్నార్ మిర్డాల్ |

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-3, బి-4, సి-2, డి-1
3) ఎ-3, బి-1, సి-2, డి-4 4) ఎ-3, బి-4, సి-1, డి-2

**14. తెలంగాణలో పశువైద్య సేవల హెల్ప్‌లైన్ నంబర్?**
1) 1967 2) 1964
3) 1962 4) 1955

**15. మాంసం, గుడ్లు, పాల ఉత్పత్తిలో తెలంగాణ దేశంలో వరుసగా ఏ స్థానాల్లో ఉంది?**
1) 3, 5, 13 2) 1, 3, 13
3) 5, 3, 13 4) 7, 6, 13

**16. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.**
1) ఈసీఐఎల్- మేడ్చల్ మల్కాజిగిరి
2) మిధాని- రంగారెడ్డి
3) భారత్ డైనమిక్స్ లిమిటెడ్- సంగారెడ్డి
4) భూజల కేంద్రం- మణుగూరు

**17. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) గురించి సరికాని వాక్యాలను గుర్తించండి?**
ఎ. దీని ప్రధాన కార్యాలయం- కొత్తగూడెం
బి. దీనిలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల వాటా వరుసగా 51 శాతం, 49 శాతం
సి. దీన్ని మొదట హైదరాబాద్ దక్కన్‌గా ప్రారంభించారు
డి. దీనికి మినీరత్న హోదా లభించిన సంవత్సరం- 2006
1) అన్నీ సరైనవే 2) బి
3) ఎ, బి 4) ఎ, బి, సి, డి



**18. కింది వాటిని జతపర్చండి.**

| విద్యుత్ ప్లాంట్ | జిల్లా |
|---|---|
| ఎ. రామగుండం థర్మల్ ప్లాంట్ | 1. పెద్దపల్లి |
| బి. జైపూర్ థర్మల్ ప్లాంట్ | 2. మంచిర్యాల |
| సి. యాదాద్రి థర్మల్ ప్లాంట్ | 3. నల్లగొండ |
| డి. భద్రాద్రి థర్మల్ ప్లాంట్ | 4. భద్రాద్రి కొత్తగూడెం |
| ఇ. కాకతీయ థర్మల్ ప్లాంట్ | 5. జయశంకర్ భూపాలపల్లి |

1) ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5 2) ఎ-1, బి-2, సి-4, డి-3, ఇ-5
3) ఎ-1, బి-3, సి-2, డి-4, ఇ-5 4) ఎ-1, బి-4, సి-3, డి-2, ఇ-5

**19. కింది వాటిని జతపర్చండి.**

| వృద్ధి సిద్ధాంతం | అభివృద్ధి పరిచినది |
|---|---|
| ఎ. బిగ్ పుష్ సిద్ధాంతం | 1. రోజెన్‌స్టీన్ రోడాన్ |
| బి. స్వర్ణయుగం | 2. రగ్నార్ నర్క్స్ |
| సి. సంతులిత సిద్ధాంతం | 3. జాన్ రాబిన్‌సన్ |
| | 4. గున్నార్ మిర్డాల్ |

1) ఎ-1, బి-2, సి-3
2) ఎ-1, బి-2, సి-4
3) ఎ-1, బి-3, సి-2
4) ఎ-1, బి-4, సి-2

**20. ఎంపిక చేసిన జిల్లాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యుల సామాజిక, ఆర్థిక సమాచారాన్ని కంప్యూటలీకరించడానికి నాబార్డ్ ప్రకటించిన పథకం పేరు?**
1) ఈ-నారీ 2) ఈ-స్త్రీ
3) ఈ-శక్తి 4) ఈ-సేవిక

**21. వ్యవసాయ సెన్సస్ నివేదిక 2015-16కు సంబంధించి కింది వ్యాఖ్యల్లో ఏవి సరైనవి?**
ఎ. దేశంలో సాగు చేసే పట్టా భూముల సంఖ్య 2010-11 నుంచి 2015-16 మధ్య 5.86 శాతం పెరిగింది
బి. 2010-11 నుంచి 2015-16 మధ్య మహిళా పట్టాదారుల శాతంలో పెరుగుదల ఉంది
సి. చిన్న, ఉపాంత పట్టాల సాగు భూముల శాతం అత్యధికంగా ఉంది
డి. మొత్తం సాగు చేసే భూముల్లో 91.01 శాతం వాటా కేవలం 5 రాష్ట్రాలదే
1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి
3) ఎ, డి 4) బి, సి, డి

**22. 2011 తెలంగాణ రాష్ట్ర జనాభా లెక్కల ఆధారంగా కింది జిల్లాల పురుషుల అక్షరాస్యత (శాతం) ప్రకారం ఆరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. నాగర్ కర్నూలు బి. కుమ్రం భీం
సి. జోగులాంబ గద్వాల
డి. నారాయణ పేట ఇ. వనపర్తి
1) సి, బి, డి, ఇ, ఎ 2) సి, డి, ఇ, ఎ, బి
3) సి, డి, ఎ, బి, ఇ 4) సి, డి, ఎ, ఇ, బి

**24. నాబార్డ్‌కు సంబంధించి కింది వాటిలో సరికానివి గుర్తించండి.**
ఎ. ఇది ఒక శిఖరాగ్ర, పునర్ పెట్టుబడి సంస్థ
బి. అవసరమైన రైతులకు నేరుగా రుణాలను సమకూర్చుదు
సి. దీని ప్రధాన కార్యాలయం- ముంబయి
డి. ఏఆర్‌డీసీ ని నాబార్డ్‌లో విలీనం చేశారు
ఇ. దీన్ని నరసింహం కమిటీ సిఫారసుల మేరకు ఏర్పాటు చేశారు
1) అన్నీ సరైనవే 2) డి, ఇ
3) ఇ 4) ఎ, బి, సి

**25. జీఎస్‌టీకి సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?**
ఎ. జీఎస్టీని అమ్మకం జరిగే ప్రదేశంలో వసూలు చేస్తారు
బి. జీఎస్టీ భారతదేశంలోని అన్ని ప్రత్యక్ష పన్నులను రద్దు చేస్తుంది
సి. జీఎస్టీ 2017, జూలై 1 నుంచి అమలులోకి వచ్చింది
1) ఎ, బి 2) ఎ, సి
3) బి, సి 4) ఎ, బి, సి

**23. కింది వాటిని జతపర్చండి.**

| పథకం | ప్రారంభించిన సంవత్సరం |
|---|---|
| ఎ. ఆహార భద్రతా మిషన్ | 1. 2007 |
| బి. సాక్షర భారత్ | 2. 2009 |
| సి. సర్వశిక్షా అభియాన్ | 3. 2001 |
| డి. జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ | 4. 2005 |

1) ఎ-1, బి-2, సి-4, డి-3
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-2, బి-3, సి-4, డి-1
4) ఎ-1, బి-3, సి-4, డి-2

**26. 1991లో భారత ప్రభుత్వం నియమించిన పన్నుల సంస్కరణల కమిటీ అధ్యక్షుడు?**
1) సీ రంగరాజన్
2) విజయ్ జే కేల్కర్
3) రాజా చెల్లయ్య 4) తారాపోర్

**27. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
ఎ. భారతదేశంలో ఎక్కువ జనాభా గల జిల్లా- థానే (మహారాష్ట్ర)
బి. భారతదేశంలో ఎక్కువ లింగనిష్పత్తి గల జిల్లా- మాహే (పుదుచ్చేరి)
సి. భారతదేశంలో ఎక్కువ జనసాంద్రత గల జిల్లా- నార్త్‌ఈస్ట్ ఢిల్లీ
డి. భారతదేశంలో ఎక్కువ పట్టణీకరణ శాతంగల రాష్ట్రం- గోవా
1) ఎ, డి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) అన్నీ సరైనవే

**28. భారతదేశంలో ఎస్సీలు లేని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను గుర్తించండి.**
ఎ. నాగాలాండ్ బి. లక్షదీప్
సి. అరుణాచల్‌ప్రదేశ్ డి. పంజాబ్
ఇ. దాద్రానగర్ హవేలీ
1) ఎ, బి, సి 2) సి, డి, ఇ
3) ఎ, బి, సి, డి, ఇ 4) ఎ, ఇ

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1-3, | 2-4, | 3-2, | 4-3, |
| 5-2, | 6-1, | 7-1, | 8-4, |
| 9-3, | 10-1, | 11-2, | 12-4, |
| 13-2, | 14-3, | 15-3, | 16-3, |
| 17-2, | 18-1, | 19-3, | 20-1, |
| 21-1, | 22-4, | 23-2, | 24-3, |
| 25-2, | 26-3, | 27-4, | 28-1. |

పన్నాల శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

